TIMES OF VARTHA (02-03-24)fr_times of varha main (13-2).qxd 3/2/2024 6:22 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 02 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 237 | పేజీలు 07 | వెల : 6/-

# రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తే ఊరుకోం

- ఉద్యమ ఫలాలను కాలరాసే విషపు కుట్రలను మానుకోవాలి
- వానకాలంలోపు మేడిగడ్డ బరాజ్‌ను రిపేర్ చేయాలి
- రాజకీయాలు తరువాత ముందు రైతులకు నీళ్లివ్వాలి
- చిల్లర రాజకీయాలతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేయొద్దు
- నాలుగేళ్లలోనే కాళేశ్వరం పూర్తి చేసి నీళ్లిచ్చిన కేసీఆర్
- అన్నారం బరాజ్ వద్ద హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : మరమ్మతు పనుల్లో జాప్యం వల్ల మేడిగడ్డ బరాజ్‌కు మరింత నష్టం జరిగితే అందుకు రేవంత్‌రెడ్డి సర్కారే బాధ్యత వహించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు హెచ్చరించారు. వానకాలం వచ్చేలోగా మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతులు చేసి, రైతులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ ఫలితం కాళేశ్వరం ప్రాజెక్టు అని, దానిని కాలరాసే విషపు కుట్రలను మానుకోవాలని హితవు చెప్పారు. చలో మేడిగడ్డ కార్యక్రమంలో భాగంగా అన్నారం బరాజ్ వద్ద నిర్వహించిన ప్రెస్‌మీట్, ఫైనల్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మాపై ఎన్ని కేసులైనా పెట్టుకోండి.. మమ్మల్ని ఎంతైనా హింసించండి కానీ మేడిగడ్డ ప్రాజెక్టును ధ్వంసం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాలను దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారాలతో కాలం వెళ్లదీస్తున్నారని, రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరాన్ని కాపాడుకునేందుకు తాము చలో మేడిగడ్డకు పిలుపునిస్తే, దాని నుంచి ప్రజలను, మీడియాను డైవర్ట్ చేసేందుకు పాలమూరు-రంగారెడ్డి పర్యటనకు పిలుపునిచ్చారని దుయ్యబట్టారు. ఇలాంటి చిల్లర రాజకీయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయబోతున్నారనే అనుమానం కలుగుతున్నదని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాలుగు సీట్లు పొందాలనే దుగ్ధ తప్ప నీళ్లిద్దామనే ఆలోచన లేదని విమర్శించారు. మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు కుంగి మూడు నెలలు గడుస్తున్నా, ఇప్పటివరకు ప్రాజెక్టు పునరుద్ధరణపైన నిర్మాణాత్మకమైన వైఖరిని వెల్లడించలేదని మండిపడ్డారు. ఒకవైపు మేడిగడ్డను సేఫ్‌జోన్‌కు



తెచ్చేందుకు పునరుద్ధరణ పనులు చేస్తూనే, మరోవైపు అన్నారం నుంచి కాళేశ్వరం ఆయకట్టుకు నీళ్లు అందించడం సాధ్యమవుతుందని సూచించరు. ప్రాజెక్టులో తలెత్తిన లోపాన్ని సరిదిద్దకుండా, ఆ సాకుతో తెలంగాణ రైతుల ప్రయోజనాలను, తెలంగాణ వ్యవసాయ ప్రయోజనాలను పణంగా పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న కపటనాటకం తెలంగాణ రైతాంగం పాలిట పెనుశాపంగా మారబోతున్నదని హెచ్చరించారు. మేడిగడ్డలో తలెత్తిన లోపాన్ని సాకుగా చూపించి, యావత్ కాళేశ్వరాన్ని విధ్వంసం చేసే కుట్రకు

మిగతా 7లో..



# మాపై కోపం ఉంటే తీర్చుకోండి..

**రాష్ట్రం, రైతులపై పగ వద్దు : కేటీఆర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్: రైతులు, రాష్ట్రంపై పగ పట్టవద్దు.. పగ, కోపం ఉంటే రాజకీయంగా తమపై తీర్చుకుంటే ఇబ్బంది లేదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని తెలిపారు. ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం,

మిగతా 7లో..

# నల్లగొండలో రిజైన్ చేసి సిరిసిల్లలో పోటీ చేస్తా



వివరాలు 7లో..

# మేడిగడ్డ బరాజ్‌ను రిపేర్ చేసి రైతులకు నీళ్లు అందిస్తాం



- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : మేడిగడ్డ బరాజ్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నెల రోజుల్లో నివేదిక అందజేస్తుందని, దాని ఆధారంగా బరాజ్‌కు మరమ్మతులు చేసి రైతులకు నీళ్లు అందిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన సచివాయంలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఎల్ అండ్ టీ సంస్థ మేడిగడ్డ కట్టిందనే రికార్డుల్లో ఉన్నదని, వేరే సబ్ కాంట్రాక్టర్ల పేర్లు లేవని అన్నారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థకు రూ.400 కోట్ల నిధులు పెండింగ్‌లో ఉంచామని తెలిపారు. తాను శనివారం ఢిల్లీ వెళ్తున్నానని, మేడిగడ్డ అంశంపై పలువురు నిపుణులను, అధికారులను కలుస్తానని చెప్పారు.

మేడిగడ్డపై తాము సమాచారంగానీ, పత్రాలుగానీ ఇవ్వలేదని జలశక్తిశాఖ సలహాదారు వెదిరె శ్రీరాం చెప్పడం అవాస్తవమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ రిపోర్ట్ అందిందని, చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# హైదరాబాద్ ఎలివేటెడ్ కారిడర్లకు లైన్ క్లియర్..

- రక్షణ శాఖ భూముల కేటాయింపులకు కేంద్రం అనుమతి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : కరీంనగర్ రాజీవ్ రహదారితో పాటు హైదరాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారిపై ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర రక్షణ శాఖ అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌లోని డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. జనవరి 5వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతించాలని లేఖను అందించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం.. ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి శుక్రవారం అనుమతులు జారీ చేసింది. హైదరాబాద్ నగర అభివృద్ధికి అత్యంత కీలకమైన కారిడార్ల నిర్మాణానికి అనుమతించినందుకు ప్రధాని మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ నుంచి కరీంనగర్-రామగుండం పట్టణాలను కలిపే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల భూమి అవసరమని రక్షణ శాఖ మంత్రికి సీఎం విజప్తి చేశారు. నాగ్‌పూర్ హైవే (ఎన్‌హెచ్-44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర ప్రతిపాదించామని, అందులో 12.68 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి, నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలకు, భవిష్యత్తులో డబుల్ డెక్కర్ (మెట్రో కోసం) కారిడార్, ఇతర నిర్మాణాలకు మొత్తంగా 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి సీఎం విజప్తి చేశారు. ఈ ప్రతిపాదనలకు ఇప్పుడు కేంద్రం అనుమతులు ఇవ్వడంతో ఉత్తర తెలంగాణ దిశగా రవాణా మార్గాల అభివృద్ధికి మార్గం సుగమమైంది. అటు నిజామాబాద్, ఆదిలాబాద్, ఇటు కరీంనగర్ రామగుండం వెళ్లేందుకు సికింద్రాబాద్

మిగతా 7లో..

# ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

- నిమిషం నిబంధనపై కీలక నిర్ణయం తీసుకున్న బోర్డు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్. వార్షిక పరీక్షలకు హాజరయ్యే వారికి ఉన్న నిమిషం నిబంధనను ఇంటర్ బోర్డు సడలించింది. ఆలస్యంగా వచ్చే వారిని కూడా పరీక్షకు అనుమతించాలని కీలక నిర్ణయం తీసుకుంది. అయితే నిర్దిష్ట కారణాలతో పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా చేరుకునే వారిని 5 నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో అనుమతించాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు ఇంటర్ బోర్డు సూచించింది. తాజా నిర్ణయంతో ఉదయం 9 గంటలు అంటే.. 9 : 05 గంటల వరకు విద్యార్థులను పరీక్షకు అనుమతిస్తారు. అయితే, ఇంటర్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 8 : 45 గంటల లోపే పరీక్షాకేంద్రాలకు చేరుకోవాలని ఇంటర్ బోర్డు సూచించింది. నిమిషం నిబంధన కారణంగా ఆదిలాబాద్ జిల్లాలో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. పరీక్షాకేంద్రానికి సమయానికి చేరుకోలేకపోవడంతో విద్యార్థి శివకుమార్‌ను పరీక్ష రాసేందుకు అధికారులు అనుమతించలేదు.

# మళ్లీ బండ బాదుడు

**వాణిజ్య గ్యాస్‌పై రూ.25 పెంపు**

**న్యూ ఇయర్ కానుకంటూ తగ్గించి..ఇపుడు కుమ్ముడు**

**హైదరాబాద్‌లో కమర్షియల్ గ్యాస్ ధర రూ.2,027**



**న్యూఢిల్లీ:** వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.25 పెరిగింది. పెరిగిన ధరలు శుక్రవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు చమురు సంస్థలు ప్రకటించాయి. తాజా ధరల పెంపుతో .. ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ రిటైల్ ధర రూ. 1,795కి చేరింది. ముంబయిలో సిలిండర్ ధర రూ.1,749, చెన్నై, కోల్‌కతాలో వరుసగా రూ.1,960, 1,911కి పెరిగింది. హైదరాబాద్‌లో కమర్షియల్ గ్యాస్ ధర రూ.2,027లకు చేరింది. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను పెంచడం వరుసగా ఇది రెండోసారి కావడం గమనార్హం. నెలరోజుల వ్యవధిలోనే రూ. 39 పెరిగింది. గతేడాది డిసెంబర్‌లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.21 పెంచింది. అయితే నూతన సంవత్సరం సందర్భంగా 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను సిలిండర్‌కు రూ. 39.50 తగ్గించినట్టు ప్రకటించింది. ఫిబ్రవరి 1న గ్యాస్ సిలిండర్‌పై రూ.14 పెంచుతున్నట్టు ప్రకటించింది. శుక్రవారం రూ.25 ను పెంచుతున్నట్టు చమురు సంస్థలు ప్రకటించాయి. దీంతో జనవరిలో తగ్గింపును నెలరోజుల వ్యవధిలో రెండు సార్లు పెంచుతూ సరిసమానం చేశాయి. గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ (14.2) ధర యథాతథంగానే కొనసాగుతుందని చమురు సంస్థలు తెలిపాయి. ఢిల్లీలో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ. 903, కోల్‌కతాలో రూ. 929, ముంబయిలో రూ.902.50, చెన్నైలో రూ. 918.50గా ఉంది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
02-03-2024
2

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం రాత్రి పట్టుకున్నట్లు బోధన్ పట్టణ సీఐ వీరయ్య తెలిపారు. బోధన్ మండలం మంజీరా పరివాహక ప్రాంతం సిద్ధాపూర్, కండ్గావ్ గ్రామాల నుండి బోధన్ వైపుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ వద్ద పట్టుకున్నట్లు సీఐ వీరయ్య తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక, మొరం అక్రమంగా ఎవరైనా తరలిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాలను సత్వరమే నెలకొల్పాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి

### పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం

టైమ్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

వివిధ వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. మహాలక్ష్మి, గృహాజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరు ప్రయోజనం పొందేలా అన్ని ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు ఆఫీసులలో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను నెలకొల్పాలని ఆదేశించారు. రాష్ట్ర డీ.జీ.పీ రవిగుప్తాతో కలిసి శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సి.ఎస్ సమీక్ష నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు చేసుకోలేకపోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా ఏర్పాటైన పలు మండలాలలో ఎంపిడిఓ కార్యాలయాలు లేనందున, అలాంటిచోట తహశీల్ ఆఫీసులలో ప్రజాపాలన సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కేంద్రాలు శాశ్వత ప్రాతిపదికన పనిచేసే అవకాశాలు ఉన్నందున, ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్



ఏర్పాటు చేస్తూ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలని అన్నారు. వచ్చే సోమవారం నాటికి అన్ని చోట్ల సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చి పనితీరు ప్రారంభం కావాలని స్పష్టమైన గడువు విధించారు. కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సేవ కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారి కోసం కొత్తగా దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా అభయహస్తం దరఖాస్తు ఫారాలను ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా సరైన రీతిలో వివరాలను పొందుపర్చలేకపోయిన దరఖాస్తుదారుల వివరాలను సరిచేస్తూ ఆన్లైన్లో అప్ డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని సీ.ఎస్ సూచించారు. ముఖ్యంగా వంట గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుడి నెంబరు, రేషన్ కార్డు వివరాలు, మొబైల్ నెంబరు తదితర వాటిని సరిచేస్తూ ఆన్లైన్లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటర్మీడియట్ తో పాటు, త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి సూచించారు. ఏ చిన్న తప్పిదాలు, అవాంఛనీయ ఘటనలకు సైతం తావులేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించకూడదని, కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణ తీరును అనునిత్యం సమీక్షిస్తూ, పరీక్షలు ముగిసేంత వరకు ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, కాపీయింగ్ జరిగేందుకు అవకాశం ఉన్న సెంటర్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించాలని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య, జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, ఆర్టీసీ ఆర్.ఎం జాన్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, డీ.ఎస్.ఓ చంద్రప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేజిబివి పాఠశాల ఆకస్మిక తనిఖీ

### వేసవి కాలంలో తగు జాగ్రత్తపాటించాలి : డిఈఓ దుర్గాప్రసాద్


టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కస్తూర్బా గాంధీ బాలికల. విద్యాలయాన్ని జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ శుక్రవారం ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భముగా వేసవి కాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని కేజీబివి బాలికలకు సూచించారు. ఆయన వంట గది,వస్తువులు బధ్రరిచిగదిని, తరగతిగదులను పరిశీలించారు. అలాగే 10 వ తరగతి ఫ్రీఫైనల్ పరీక్షలకు సంబంధించిన సమాచారన్ని అడిగి తెలుసుకున్నారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో ముచ్చటస్తూపరీక్షల గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తపరిచారు. కార్యక్రమములో ఈయనతోపాటు పాఠశాల స్పెషల్ ఇంచార్జ్ ఆఫీసర్ సవిత. పాఠశాల ఉపాధ్యాయినులు యున్నారు.

## సీసీ రోడ్డుకు భూమిపైజ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండల మాధపూర్ గ్రామంలో శుక్రరవారం, మాక్లూర్ ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి కొబ్బరికాయ కొట్టి భూమిపూజచేశారు. ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డి ఆదేనుసారం ఈ కార్యక్రమం చేపట్టారు. ఎన్ ఆర్ ఈ జి ఎస్ 4 లక్షల తో సీసీ రోడ్డుపనుల నిర్మాణం చేపట్టారు.ఈ కార్యాక్రమములో ఎంపీడీఓ తో పాటు, భారతీయజనతపార్టీ మాక్లూర్ మండల అధ్యక్షులు రామావత్ సురేష్ నాయక్, జిల్ల కార్యదర్శి గంగోని సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి ఎం రాజేశ్వర్, యువకులు నరేష్ గౌడ్, సురేష్, దేవానంద్, బీజేపీ కార్యకర్తలు ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అభ్యర్థులకు టెట్‌లో అర్హత మార్కులు తగ్గించాలి

### ఓసీ పేద విద్యార్థులకు న్యాయం చేయాలి

### రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి

### తెలంగాణ జేఏసీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంతో చర్చ

### హాజరైన నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ కోసం ముందుగా నిర్వహించే ఉపాధ్యాయుల అర్హత పరీక్ష (టెట్ )లో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కు అర్హులైన అగ్రవర్ణ పేదలకు కూడా బీసీ అభ్యర్థుల మాదిరిగా అర్హత మార్కులు తగ్గించాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ముద్దసాని కోదండరాంను కలిసి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కటాఫ్ మార్కులు తగ్గించాలని కోరడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నిర్వహించే పోటీ పరీక్షల్లో అర్హత సాధించాలంటే ముందుగా ప్రతి ఒక్క బీఈడీ, టిటిసి చేసిన అభ్యర్థులు ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో అర్హత సాధించాల్సి ఉందని తెలిపారు. కావున ఈ ఉపాధ్యాయ అర్హత పరీక్షలో ఓసి అభ్యర్థులకు 90 మార్కులు, బీసీ అభ్యర్థులు 75 మార్కులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 60 మార్కులు సాధించాలన్నారు. దీంతో 89 మార్కులు సాధించిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అర్హత కలిగిన అభ్యర్థులు ఒక్క మార్కుతో వేల సంఖ్యలో అభ్యర్థులు, ఉపాధ్యాయ పోస్టుల కొరకు నిర్వహించే పరీక్షల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కావున ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్ కు అర్హత కలిగిన అగ్రవర్ణ పేదలకు కూడా బీసీ అభ్యర్థుల మాదిరిగా 75 మార్కులకే టెట్ అర్హత పరీక్ష మార్కులు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించి అర్హులైన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని కోరారు.

## ఇంటర్ పరీక్షల్లో ఒకరిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు

### 664 మంది గైర్ హాజర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



శుక్రవారం జరిగిన మొదటి సంవత్సరం ఇంగ్లీషు పరీక్షల్లో జిల్లాలో ఒకరిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాగా, 664 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్ హాజరు అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ తెలియజేశారు. జిల్లాలో 96.3% విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 51 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి రఘురాజ్ శుక్రవారం నిజామాబాద్ బాలుర కళాశాల ఏ, బీ సెంటర్లను, విశ్వశాంతి జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని, అలాగే వర్నిలోని మోడల్ కాలేజ్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు రవికుమార్, రజియుద్దీన్ అస్లాం, దేవరామ్ 8 పరీక్ష కేంద్రాలను, హైపవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో ఏడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్లు 24 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలియజేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ తెలిపారు.

## నూతన హనుమాన్ మందిరానికి విరాళం అందించిన స్వర్ణకార సంఘం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో నూతనంగా నిర్మించిన నడి ఊర్ల హనుమాన్ మందిర అభివృద్ధి కోసం బోధన్ పట్టణ స్వర్ణకార సంఘం తరపున 5వేల రూపాయలు విరాళంగా అందించారు. శుక్రవారం పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బాగారెడ్డి యాదవ్ కు పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జనార్దన్ చారి, కార్యదర్శి నాగరాజు చారి, కోశాధికారి నారాయణ చారి ల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలు, రమేష్, కాళిదాస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని చావిడి వద్ద నూతనంగా నిర్మించిన నడి ఊర్ల హనుమాన్ ఆలయంలో శివ పంచాయాతన హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను పట్టణ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ప్రతిష్ట వేడుకలల్లో రెండవ రోజు శుక్రవారం శాంతి పాఠం, గోపూజ, నిత్య పూజ, జపహోమములు, నేత్రో నీలనం, పుష్పదివాసం జలాధివాసం, షయ్యది వాసం, కుంకుమార్చన, దీపారాధన తదితర పూజా కార్యక్రమాలను చేపట్టారు. బాసర వేద పండితులు శ్రౌతి మురళీధర్ శర్మ, శివాలయం ప్రధానార్చకులు గణేష్ శర్మ,అర్చకులు ఉదయ్ శర్మ, మహేష్ శర్మ ల వేద మంత్రోచ్చారణాల నడుమ పలువురు దంపతులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు, మహిళలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## 3 విప్లవ పార్టీల విలీనం సందర్భంగా జరిగే ఐక్యతా మహాసభను జయప్రదం చేయండి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రివల్యూషనరి ఇన్సియేటివ్, ప్రజాపంథా 3 పార్టీల విలీనం సందర్భంగా 2024 మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యతా మహాసభను జయప్రదం చేయాలని పోస్టర్లను ప్రజాపంథా నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ... అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారీ విధానం విసిరే సవాళ్లను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి ఉందన్నారు. ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా పోరాడటానికై దేశవ్యాప్తంగా ఒక శక్తివంతమైన సైతాంతిక, రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. ఆ కృషి కొనసాగింపే మూడు పార్టీల ఐక్యత అని అన్నారు. 14 రాష్ట్రాలలో, వివిధ స్థాయిలలో పనిచేసే సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా, పీసీసీ సీపీఐ (ఎం.ఎల్), సీపీఐ(ఎం.ఎల్) ఆర్.ఐ మూడు పార్టీలు కలిసి చర్చించుకుని ఒక అవగాహన ఏర్పరచుకొని ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయన్నారు. 2024 మార్చ్ 3న ఖమ్మంలో వేలాది మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. 4, 5 తేదీల్లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. ఈ మహాసభలకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిమంది తరలివస్తున్నారన్నారు. పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు జయప్రదం చేయాలని, ఐక్యతా మహాసభకు మద్దతు తెలియజేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, జిల్లా నాయకులు విటల్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఏకాగ్రత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉంది

### ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రస్తుతం పరీక్షలు నడుస్తున్న నేటి రోజుల్లో విద్యార్థుల ఏకాగ్రతకు సంబంధించిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై ఉందని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ సూచించారు. రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్సీ హాస్టల్ లో డిగ్రీ, పీజీ విద్యార్థులకు పరీక్షల విషయంలో ఆందోళన చెందకుండా ఉండాలని నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ప్రముఖ సైకియాలజిస్ట్ డాక్టర్ విశాల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థుల ఏకాగ్రత చెదరకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. వారిలోని ఆందోళన స్థాయిలను తగ్గించడంతో పాటు ఒత్తిడి ఫీల్ అవ్వకుండా చూడాలన్నారు. అంతేకాకుండా మానసిక ప్రశాంతతను పెంపొందించడానికి, పరీక్షల సమయంలో ఒత్తిడిని తగ్గించడానికి ధ్యాన సంగీతం ఒక అద్భుతమైన మార్గం అన్నారు. ధ్యాన సంగీతం ఒక ప్రశాంతత ప్రభావాన్ని కలిగి ఉంటుందన్నారు. ఇది ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని, ముఖ్యంగా పరీక్షల సమయంలో ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు ఇది మానసిక స్థితిపై సానుకూల ప్రభావాన్ని సృష్టించి ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని తెలిపారు. అలాగే పరీక్షల సమయంలో ధ్యాన సంగీతాన్ని వినడం వల్ల విద్యార్థి జ్ఞాపకశక్తిని పెంపొందుతుందని అన్నారు. మైండ్ ఫుల్ నెస్.. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని గురించి మాత్రమే ఆలోచించాలన్నారు. అతిగా ఆలోచించుకొని మానసిక ప్రశాంతతను కోల్పోకూడదన్నారు. మనం ఎప్పుడూ అటెన్షన్లో ఉన్నప్పుడే మన ఇంద్రియాలు సక్రమంగా పనిచేస్తాయన్నారు. పరధ్యానంలో ఉండకూడదని, లేదా అనవసరపు ఆలోచనలు చేయకూడదని, ప్రస్తుత క్షణం గురించి మాత్రమే ఆలోచించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. చిన్న చిన్న విషయాలను సీరియస్ గా తీసుకోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు భూలోకం విజయ్ కాంత్ రావ్, కార్యదర్శి వీర బ్రహ్మం, ప్రాజెక్ట్ ఛైర్మెన్ కోటగిరి చంద్రశేఖర్, సభ్యులు ముక్క శ్రీనివాస్, సంపత్, సూర్య ప్రకాష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగ లక్ష్మీ, శశి కళ, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (02-03-24)fr_times of varha main (13-2).qxd 3/2/2024 6:22 AM Page 3





# వసుధ హై స్కూల్లో ఘనంగా ఎడ్యుకేషన్ ఫెయిర్

**ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

**ఆకట్టుకున్న ప్రదర్శనలు, యోగాసనాలు, సంగీత కచేరి**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం



నగరంలోని దుబ్బ ప్రాంతంలో గల వసుధ హైస్కూల్లో "బడితే కదం" ఫన్ విత్ సబ్జెక్ట్ అనే పేరుతో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఫెయిర్ ఘనంగా జరిగింది. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం సరికొత్త విధానంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయన ఎడ్యుకేషన్ ఫెయిర్ ప్రారంభోత్సవాన్ని రిబ్బన్ ద్వారా ఓపెన్ చేశారు. ఇందులో భాగంగా భారత సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బృందంతో కలిసి ప్రైమరీ నుంచి హై స్కూల్ వరకు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన ప్రదర్శనలను ఆయన ఆసక్తిగా వీక్షించారు. ప్రధానంగా ప్రస్తుత సాంకేతిక యుగంలో సంతరించుకుంటున్న కంప్యూటర్ యుగానికి సంబంధించిన రోబోటిక్స్, అదేవిధంగా మన భారత సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా సంగీత కచేరి, యోగాసనాల కార్యక్రమాలు విశేషంగా కట్టుకున్నాయి. వీటన్నింటినీ ఆయన ఆసక్తిగా వీక్షించి మన భారత సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను సత్ప్రవర్తనలో విద్యాబుద్ధులు అందించడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ను పాఠశాల కరస్పాండెంట్ నితేష్ మాలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు దీపక్ మాలు, వ్యాయామ ఉపాధ్యాయుడు నీలగిరి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు, సందర్శకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**పవర్ జిమ్ అధినేత రాజేష్ ఖన్నా**

**యశోద హాస్పిటల్ సౌజన్యంతో గాంధీనగర్ లో ఉచితంగా హెల్త్ క్యాంప్**

**పలు రకాల పరీక్షలు ఉచితంగా మందుల పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సామాన్యుడికి వైద్యం అందనంత దూరంలో ఉన్నందున కాలనీలలో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని పవర్ జిమ్ అధినేత రాజేష్ ఖన్నా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పీర్జాదిగూడ నగర పరిధిలోని నాలుగవ డివిజన్ గాంధీ నగర్ లో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో, స్థానిక నాయకుల సహాయంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పలు రకాల వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజలందరికీ ఏదో రకంగా సేవ చేసేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, బిపి, షుగర్, ఈకో, 2డి... మొదలైన పరీక్షలు యశోద ఆసుపత్రి సిబ్బంది చేశారని, ప్రతి ఒక్కరికి మందులు ఉచితంగా ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి, స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొడిగె కృష్ణ గౌడ్, యాసారం మహేష్, యశోద ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలి..

**డిఎల్ పిఓ సాయిబాబా...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఆర్థిక సంవత్సరం 2023 24 గాను గ్రామాల్లోని పన్నుల వసూళ్లకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం చేయరాదని అలాగే రానున్న ఎండాకాలంలో గ్రామాల్లో ప్రజలకు నీతి ఎద్దడి లేకుండా చూడాలని బోధన్ డివిల్పిఓ సాయిబాబా సూచించారు. ఈ మేరకు ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నీటి ఎద్దడి పన్నుల వసూళ్లపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీలకు వచ్చే ఫండ్ ఆధారంగా ప్రణాళికలను తయారు చేయడం జరుగుతుందని సూచించారు. ఎండాకాలం ప్రారంభమైనందున నీటి ఎద్దడి ప్రజలు ఎదుర్కోకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని దీనికి గాను ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని సూచించారు.ఎడపల్లి మండలంలో అన్ని గ్రామాలు కలిపి కేవలం 35% మాత్రమే వసూలు చేయడం జరిగిందని కేవలం నెల రోజుల్లో మరో అరవై శాతం పన్నుల వసుల్లో టార్గెట్ ఉంటుందని అన్నారు. దీనికి గాను ప్రతి గ్రామ కార్యదర్శి పన్నుల వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టాలని సూచించారు.పీఎం విశ్వకర్మ పథకంలో భాగంగా అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టలన్నారు.అంతేకాదు గ్రామాల్లో ఉన్న ఇతర సమస్యల పై చర్చించడం జరిగిందన్నారు. అనంతరం నూతనంగా వచ్చిన డీఎల్ పిఓ సాయిబాబా కు సెక్రెటరీ లు, ఎంపీడీఓ ఎంపిఓ లు శాలువలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోా ఎంపీడీఓ గోపాల కృష్ణ, తహసీల్దార్ ధన్వాల్, ఎంపిఓ సుభాష్ చంద్రబోస్, సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## మాస్ కాపీయింగ్ కు ప్రయత్నించిన ఇద్దరు లెక్చరర్లపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన ఇంటర్ రెండో సంవత్సరం హిందీ పరీక్షలు కాఫీయింగ్ చేయించేందుకు ప్రయత్నించిన హిందీ లెక్చరర్ ఎండి ఇస్రత్, కెమిస్ట్రీ లెక్చరర్ రంజిత్ లపై కేసు నమోదు చేసినట్టు ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, సదాశివ నగర్ సిఐ సంతోష్, ఎస్సై రాజు తెలిపారు. పరీక్షలో కాపీయింగ్ చేయించేందుకు కొన్ని చిట్టిలను పరీక్ష కేంద్రంలో ఉన్న రంజిత్ అనే లెక్చరర్ కు పంపించేందుకు ఇస్రత్ అనే లెక్చరర్ ప్రయత్నించాడు. పరీక్షల విధుల్లో భాగంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ను చూసిన ఇస్రత్ చిట్టిలు ఉన్న బ్యాగును బయట వదిలేసి వెళ్లిపోయాడు. కానిస్టేబుల్ సమాచారం తో సిఐ, ఎస్ఐ పరీక్ష కేంద్రానికి చేరుకొని వివరాలు సేకరించారు. కాపీయింగ్ చేయించేందుకు ప్రయత్నించిన ఇద్దరు లెక్చర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు

## అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభ వేడుకలో తుంబూరు దయాకర్ రెడ్డి


టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



నగరంలోని కస్పా బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభోత్సవ వేడుకను శుక్రవారం నిర్వహించగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం డిప్యూటీ మేయర్ షేక్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్ కమర్తపు మురళి తో కలిసి మాట్లాడారు. ఆధునిక హంగులతో ఏర్పాటైన ఈ క్లాత్ మార్ట్ అనతి కాలంలోనే విశేష జనాదరణ పొందాలని ఆకాంక్షించారు. లిమారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్లు ఉండాలని, ధరలు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండాలని మార్ట్ నిర్వాహకులకు దయాకర్ రెడ్డి సూచించారు.

## జీతాల కోసం డిఎల్పిఓకు వినతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో మల్టీపర్పస్ వర్కర్స్ గా పని చేస్తున్న వారికి గత ఏడు నెలలుగా జీతాలు లేవని వాటిని త్వరలోనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం డిఎల్పిఓ సాయిబాబాకు మల్టీపర్పస్ వర్కర్స్ మండల యూనియన్ నాయకులు ఓవినతి పత్రాన్ని అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామ పంచాయితీల్లో మల్టీపర్పస్ వర్కర్స్ గా పని చేస్తున్న తమకు ప్రభుత్వం తమకు చెల్లించాల్సిన జీతాలను గత ఏడు నెలలుగా చెల్లించడం లేదని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు.గత ఏడు నెలలుగా ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టా డుతున్నామని అన్నారు.ఇకనైనా తమకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎడపల్లి మండల గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ లక్ష్మణ్, శేఖర్, రహమత్, సుధాకర్, కిషన్,సంతోష్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ఇందూర్ బ్లడ్ బ్యాంకు సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని ద్వారకానగర్ లో భువన సమేక ట్రస్ట్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన ఇందూర్ బ్లడ్ బ్యాంకు ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతు మొదటగా ఇందూర్ పేరుతో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసిన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతు మానవ సేవే మాధవ సేవ అనే విదంగా రక్తదానం అన్ని ధానాలలో కన్న మిన్న అని, రక్త దానంతో ఒక మనిషి ప్రాణాన్నే నిలబెట్టవచ్చు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కుతో పాటు, రక్తదానం బాధ్యతగా తీసుకొని ప్రతి మనిషి సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేయాలనీ ఆయన అన్నారు. అత్యవసర సమయాలలో బ్లడ్, బ్లడ్ కాంపొనెంట్స్ సేవలు ఈ బ్లడ్ బ్యాంకు ద్వారా ప్రజలకు ఉపయోగకరంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ బ్లడ్ బ్యాంకు యాజమాన్యం డాక్టర్ దామోదర్ రావు, డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ రాజేష్, డాక్టర్ జీవన్ రావు, డాక్టర్ వినయ్ శ్రీవాణి ధన్ పాల్, డాక్టర్ రాఘవేంద్ర స్రవంతి, ప్రభాకర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తవాసి ప్రదర్శిస్తున్న దొంగలు

**మెడికల్ షాపులో చోరీ లక్ష 30 వేలు అపహరణ**

**- అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఘటన**

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ




అన్నపురెడ్డిపల్లి మండలంలో వరుస దొంగతనాలతో ప్రజల హడలెత్తిపోతున్నారు. ఇటీవల కాలంలో తరచు దొంగతనాలు జరగుతుడటంతో మండల వాసులు బెంబేలెత్తి పోతున్నారు. శుక్రవారం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో మరో దొంగతనం జరగటంతో ప్రజలు నిఘా వ్యవస్థ పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు వెళితే మండల కేంద్రంలోని కీర్తి మెడికల్ షాపులో శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో షాపు తాళాలు పగలగొట్టి షాపులో ఉన్న సుమారు రూ లక్ష 30 వేల రూపాయలు దొంగలు అపహరించుకొని పోయారు. షాపు యజమాని ఉదయం వచ్చి చూడగా అప్పటికే షాపు షెటర్ కు ఉన్న తాళాలు పగలగొట్టి ఉండటంతో అనుమానం వచ్చిన షాపు యజమాని లోనికి వెళ్లి చూడగా కౌంటర్ లో ఉన్న నగదు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. వెంటనే జరిగిన ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. షాపు యజమాని మాట్లాడుతూ.. తన మెడికల్ షాపులో మెడిసిన్ తో పాటు మినీ ఏటీఎం సెంటర్ నిర్వహిస్తున్నామని. గురువారం యధావిధిగా షాపు నడిపి నగదును క్యాష్ కౌంటర్ లోనే ఉంచి షాపు బందు చేయడం జరిగిందన్నారు. అలాగే షాపులో రెండు సెల్ ఫోన్లు, కంప్యూటర్, ఉన్నాయని కానీ వచ్చిన దొంగ కేవలం నగదును మాత్రమే అపహరించుకొని పోయాడని తెలిపాడు.

## ఎడపల్లిలో ట్రైన్ ఢీకొని యువకుడు మృతి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ట్రైన్ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ సుభాన్ అనే 30 సంవత్సరాల యువకుడు బోధన్ ఎడపల్లి మధ్యగల రైల్వే ట్రాక్ దాటుతూ ఉండగా గుర్తుతెలియని ట్రైన్ ఢీ కొట్టిందని దీంతో ఆయువకుడికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.ఈమేరకు నిజామాబాద్ రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## గిరిజన కళాశాల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని నందేవాడ 36వ డివిజన్ లో గిరిజన కళాశాల వసతి గృహాన్ని ఆకస్మిక అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్లో మధ్యాహ్నం భోజనం, మంచినీరు, బాత్రూమ్ మౌలిక సౌకర్యాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు హాస్టల్లో కనీసం మౌలిక సౌకర్యాలు లేవని, భోజనం సరిగా ఉండటం లేదని రోజు ఒకే కర్రీ తో తింటున్నాం అని, మొఖాలు కడుక్కోవడానికి కూడా నీళ్లు లేవని, 120 మందికి ఒక చిన్న వాటర్ ట్యాంక్ ఉందని, అది మున్సిపల్ వాటర్ రాక నానా ఇబ్బందులు పడుతున్నాం అనే విద్యార్థులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. బాత్రూంలలో భరించలేని వాసనా వస్తుందని, ఎమ్మెల్యే కు తమ గోడును చెప్తూ వాపోయారు. ఎమ్మెల్యే వెంటనే గిరిజన వెల్ఫేర్ ఆఫీసర్ తో ఫోన్ లో మాట్లాడుతు హాస్టల్లో కనీస మౌలిక సౌకర్యాలు లేవని, విద్యార్తులకు మేను ప్రకారం భోజనము పెట్టాలని బాత్రూమ్ అధ్వనంగా ఉన్నాయని, స్నానాలకు మంచినీటి కొరత విటన్నిటిపైన దృష్టి పెట్టి వారం రోజుల్లో విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. లేని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. త్వరలో ఈ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, సుదీర్, ప్రవళిక, బిజెపి నాయకులు ప్రభాకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం శుభాకార్యం పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు బేగరి కొత్తపల్లి సాయిలు కాశవ్వ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నూతనగృహప్రవేశం వేడుకల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు హార్థిక శుభాకాంక్షలుతెలియజేసిన బాన్సువాడ ఏఎంసి చైర్మన్ నేర్రే నర్సింలు, మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, తోపాటు బారాస మండల ప్రధాన కార్యదర్శి టి. రాజేశ్వర్ గౌడ్, బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, బోర్లం సొసైటీ డైరెక్టర్ మన్నే రమేష్, బి ఆర్ ఎస్ మండల పార్టీ కోశాధికారి మన్నెచిన్నసాయిలు,తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి సభ్యులు కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ గుప్తా అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు కాసుల బాలరాజ్ చంద్రశేఖర్ మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఆయన వెంట స్థానిక నాయకులు భూనేకర్ ప్రకాష్, తదితరులు ,ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
02-03-2024


## మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరి వెళ్లిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



భరోసా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు, బారాస పార్టీ శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు శుక్రవారం బయలుదేరిన మాజీ శాసనసభ సభాపతి,బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి . ఆయన వెంట బారాసా ముఖ్య నాయకులు, తదితరులు, ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ ప్రత్యేకాధికారి పి. నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలోని ఎల్లమ్మ కాలనీ అంగన్వాడి సెంటర్ లో ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు. శుక్రవారం బోర్లం గ్రామంలో గల ఎల్లమ్మ కాలనీలోని అంగన్వాడి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల బరువును పరిశీలించడం జరిగింది. ఆహారాన్ని పరిశీలించి నాణ్యత గా ఉండటం పై సంతృప్తిని వ్యక్తం చేశారు. పిల్లల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. దీన్నితో పాటు మంచి పోషికాహారాన్ని అందించాలని అంగన్వాడీ టీచర్ పద్మాను సూచించారు. బాలామృతం కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్బిఎస్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, మద్దెలచెర్ గంగారం, ఎక్స్ సదర్ సయ్యద్ అహ్మద్, సెక్రటరీ సయ్యద్ మంజూరు, ఎక్స్ ఎంపిటిసి విటల్, మంద భూమేష్, మౌనిక, అంగన్వాడీ టీచర్ పద్మ, గర్భిణీ స్త్రీలు, పిల్లలు, తదితరులు, పాల్గొన్నారు.

## కార్మికుల రక్షణపై శ్రద్ధ చూపని యాజమాన్యం

### ఎస్సిడబ్ల్యూయు బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

సింగరేణి యాజమాన్యం ఉత్పత్తిపై చూపెడుతున్న శ్రద్ధ కార్మికుల రక్షణ పై చూపించడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) బ్రాంచ్ కార్యదర్శి కార్పొరేట్ చర్చలు కమిటీ సభ్యుడు శైలేంద్ర సత్యనారాయణ ఆరోపించారు. శుక్రవారం ఏరియాలోని కేకే 5 గనిని ఆయన సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి, తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గనిలో రూఫ్ బోల్టర్ యంత్రాలు సరిగ్గా పనిచేయడం లేదని, అదేవిధంగా కార్మికులకు చేతి గ్లౌజులు సైతం ఇవ్వడం లేదని ఆరోపించారు. యాజమాన్యం కార్మికుల రక్షణ కొరకు వాడే ప్రతి వస్తువు కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు. సింగరేణికి లాభాలు రావడానికి కారణమైన కార్మికుల రక్షణ కోసం యాజమాన్యం రక్షణ పనిముట్లు, రక్షణ పరికరాలు అందించి, కార్మికులకు ప్రాణహాని లేకున్నా చూసుకోవాల్సిన బాధ్యత యాజమాన్యానిదే అని గుర్తు చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులకు రక్షణ పరికరాలు అందజేయాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్,నాయకులు గుమ్మడి సంపత్, జవ్వాజి శ్రీనివాస్, మారం రాజు, తేజావత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి

### ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

పరీక్షల్లో విద్యార్థులందరూ ఒత్తిడిని అధిగమించి, మంచి ఫలితాలు సాధించాలని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పదోవ తరగతి విద్యార్థులకు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్ష ప్యాడ్లు, పన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ, సొసైటీ ఆధ్వర్యంలో సేవ చేయాలన్న దృక్పథంతో దాతలు సంప్రదించాలని, వారి సహాయం చేయలనే హృదయానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ఎవరైనా సహాయం చేయాలనే ఆలోచన ఉంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పట్టణ అధ్యక్షుడు నదిపాట రాజు, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఓరం కవిరాజు, సభ్యులు ఎండి జావిద్ పాషా, మామిడి అజయ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌ని విమర్శించే అర్హత, హక్కు అరవింద్‌కు లేదు

**బాండ్ పేపర్ కే పరిమితమైన అరవింద్ నీతులు మాట్లాడడం సమంజసమా**

**స్వార్థ ప్రయోజనాల కోసం నిన్న మొన్న రాజకీయాల్లోకి వచ్చిన రాకేష్ రెడ్డి.. సుదర్శన్ రెడ్డిని విమర్శించడం సరికాదు**

**విలేకరుల సమావేశంలో మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కాంగ్రెస్ పార్టీని విమర్శించే కనీస నైతిక అర్హత హక్కు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు ఏమాత్రం లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. పార్లమెంట్ సభ్యుడు ధరంపురి అరవింద్ కాంగ్రెస్ పార్టీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ భవన్ లో పిసిసి ఉపాధ్యక్షుడు తాహేర్ బిన్హమ్దాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ కమిటీ కేశ వేణు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశ సంపదను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలను బిజెపి మూసివేసిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా ఉన్న ఉద్యోగులను కూడా ఉద్యోగాల నుంచి తీసివేస్తూ నిరుద్యోగులుగా మార్చే ప్రక్రియ బిజెపి చేసిందని ఆయన అన్నారు. 2018లో పార్లమెంటు ఎన్నికలకు ముందు బోధన్ నుంచి మెట్పల్లి వరకు బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని, చెరుకు రైతులకు మాట ఇస్తూ పాదయాత్ర చేసిన అరవింద్ ఈ నాలుగున్నర సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వంతో గాని రాష్ట్ర ప్రభుత్వం గానీ ఏ రోజు కూడా ఎందుకు బోధన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధాలను విషయం మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా పసుపు రైతులకు ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన విధంగా పసుపు బోర్డు ఎందుకు తీసుకురాలేదని, పసుపు బోర్డు విషయం కేవలం పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని, ఆచరణలో ఇప్పటివరకు మొదలు కాలేదని కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. పసుపు ధర 14 వేల రూపాయలు కేవలం మా వల్లనే పలుకుతుందని అరవింద్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్వింటాల్ పసుపు 17 వేల రూపాయలకు వెళ్లడం జరిగిందని, ఇది బిజెపి నాయకులు ఎంపీ అరవింద్ గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిజామాబాద్ జిల్లాలో 60 వేల ఎకరాల పసుపు సాగు భూమి ఉంటే ప్రస్తుతం పసుపు సాగు చేసే భూమి 22 వేల ఎకరాలకు పడిపోవడం బీజేపీ పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. మైక్ దొరికింది కదా అని కేవలం కాంగ్రెస్ పార్టీని తిట్టడం ఇష్టం వచ్చింది మాట్లాడడం సరికాదని, ప్రజలకు పనికొచ్చే పనులు చేయాలని ఎంపీ అరవింద్ కు, అదే విధంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి హితవు పలికారు. నిన్న మొన్నటి వరకు బిజెపితో సంబంధం లేని రాకేష్ రెడ్డి ఇప్పుడు బోధన్ వెళ్లి సుదర్శన్ రెడ్డి పై మాట్లాడటం తగదని, ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవ చేసిందని సుదర్శన్ రెడ్డి ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల మనిషిగా పేరు పొందిన వ్యక్తి అని, కానీ కేవలం స్వార్థాల కొరకు రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా ఒకసారి ఎన్నికైన రాకేష్ రెడ్డి కాంగ్రెస్ పై మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఆయన అన్నారు. బిజెపి కేవలం మతాలతో యువకుల మధ్య చిచ్చులు పెడుతూ యువతను మతం పేరుతో రెచ్చగొడుతుందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర దేశంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా చేస్తున్నారని, దేశంలో న్యాయం నిలబడాలని అన్ని వర్గాల ప్రజలు అన్ని కులాల ప్రజలు అన్ని మతాల ప్రజలు సమానమేనని, ప్రజలందరూ ఏకం కావాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, భక్తవత్సలం, జిల్లా వేణురాజ్, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు జావేద్ అక్రమ్, పిసిసి మాజీ కార్యదర్శి రాంభూపాల్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కైసర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ కు షాక్... ఎంపీ రాజీనామా...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ టిఆర్ఎస్ కు రాజీనామా చేశారు. ఆయన ఢిల్లీలో శుక్రవారం బిజెపి నేత తరుణ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014, 2019, ఎన్నికల్లో బీబీ పాటిల్ బి ఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఎన్నికయ్యారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ ఓటమి తర్వాత ఆయన ఆ పార్టీకి దూరంగా ఉంటున్నారు. మూడోసారి ముచ్చటగా ఎంపీగా గెలిచి హేట్రిక్ సాధించాలన్నది తన లక్ష్యంగా కనిపిస్తుంది. బి బి పాటిల్ బిజెపిలో రావడం పట్ల జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని హిందుత్వ వాదులు, యువకులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి సభ్యులు కాసుల బాలరాజు..


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పి ఆర్ గార్డెన్ లో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు తోట శ్రీనివాస్ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేసిన సభ్యులు కాసుల బాలరాజు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తోట శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, తదితరులు, ఉన్నారు.

## కేంద్ర పర్యాటక ప్రాజెక్టుగా బాన్సువాడ కల్కి చెరువు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కేంద్రం నుంచి రెండు పర్యటక ప్రాజెక్టులు మంజూరయ్యే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ అధికారులు తెలిపారు. అందులో ప్రకృతి పరాటకం గమ్య స్థానాల్లో బాన్సువాడలోని కల్కి చెరువు షార్ట్ లిస్టులో ఉంది. ఈ చెరువులో ఏడాదంతా నీళ్లు ఉంటాయి. ఎప్పుడైనా నీళ్లు తగ్గితే నిజం సాగర్ కాలువ నుంచి నీళ్లు తీసుకుంటారు. కేంద్రం నుంచి వచ్చే నిధులతో బోటింగ్ తో పాటు పర్యటకులకు అవసరమైన సదుపాయాన్ని కల్పించే అవకాశం ఉంది. కేంద్ర పర్యటక ప్రాజెక్టు గా బాన్సువాడ కల్కి చెరువు ఎంపిక కావడం పట్ల బాన్సువాడ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన ఖమ్మం జిల్లా కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం



ఖమ్మం జిల్లా కలెక్టర్ భవిత కేంద్రాన్ని సందర్శించి 15నిముషాలకు పైగా పిల్లలతో మమేకమై వారితో సంభాశించి వారి విద్యావిషయక అభివృద్ధిని అడిగి తెలుసుకొని వారితో వ్యకిగతంగా మాట్లాడారు. వారికీ అందిస్తున్న సౌకర్యలు, సేవలు కూలంకుశంగా పరిశీలించారు. భవిత రూమ్స్, భవిత పరిసరాలను పరిశీలించారు. భవిత ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలపట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. పిచ్చయ్య , రవికుమార్ , వసంత ,భవిత ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలు తెలియచేసారు.

## ఒకే సారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక నేరడ గ్రామానికి చెందిన మహిళ ప్రతిభ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన చిన్నోజి ప్రసన్న నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి 2016 లో కస్తూర్బాగాంధీ బాలబాలికల విద్యాలయం చింతకాని (మం) లచ్చగూడెం గ్రామంలో తొలుత కంప్యూటర్ ఆపరేటర్ గా ఉద్యోగం సాధించారు కంప్యూటర్ ఉద్యోగం చేసుకుంటూ ఉండగా లచ్చగూడెం కేజీబీవీలో ఇంటర్ తరగతులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది అప్పుడు ఆమె కష్టపడి చదివి 2019లో అదే స్కూల్లో జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించారు తర్వాత ట్రాన్సుర్ రఘునాధపాలెం కేజీబీవీలో విధులు నిర్వహిస్తున్న టైంలో 2023లో ప్రభుత్వ గురుకుల నోటిఫికేషన్ లో వచ్చింది. గురుకుల డిగ్రీ లెక్చరర్ మరియు జూనియర్ లెక్చరర్ ఉద్యోగాలకు అర్హత సాధించినది.

## స్కిల్ డెవలప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న శిక్షణలను స్థానిక యువత సద్వినియోగం చేసుకొని, స్వయం ఉపాధి పొందాలని ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో మొదటి విడత రెండు కోర్సులను పూర్తి చేసుకున్న యువతకు శుక్రవారం ఆయన ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో మొదటి విడతగా 21 మందితో డ్రోన్ టెక్నీషియన్ ట్రైనింగ్, 30 మందితో సోలార్ టెక్నీషియన్ ట్రైనింగ్ రెండు ట్రేనింగ్ లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. శిక్షణను విజయవంతంగా ముగించుకున్న యువత స్వయంకృషితో స్వయం ఉపాధి పొందాలని సూచించారు. రెండు వారాలలో డ్రోన్, సోలార్ టెక్నీషియన్ కోర్సులు ముగించుకున్న అభ్యర్థులను అభినందించారు. వీరి లాగే స్థానిక యువత స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో శిక్షణ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇంచార్జ్, జివిటిసి మేనేజర్ శంకర్, జివిటిసి అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ అశోక్, సోలార్ ట్రైనింగ్ ఫ్యాకల్టీ జయంత్, పాల్, తేజ, డ్రోన్ టెక్నీషియన్ ఫ్యాకల్టీ సందీప్, జివిటిసి సిబ్బంది, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసిఎంఓ గా పదోన్నతి పొందిన డాక్టర్ ఉష రాణికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



సింగరేణి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఉషారాణి డివైసిఎంఓ నుండి ఏసిఎంఓ గా పదోన్నతి పొందిన సందర్భంగా శుక్రవారం ఏరియా ఆసుపత్రిలో ఐఎన్టియుసి, ఏఐటీయూసి నాయకులు ఆమె ను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు దేవి భూమయ్య, రాంశెట్టి నరేందర్, బత్తుల వేణు, హానుమండ్ల రాజేందర్ ప్రసాద్, కలమండ స్వామి, గాజుల భూమయ్య, రవి, సురేష్, ఏఐటియుసి నాయకులు ముస్కే సమ్మయ్య, ఎస్కె బాజి సైదా, కొట్టే కిషన్ రావు, ఎండి అక్బర్ అలీ, ఇప్పకాయల లింగయ్య, ఆంజనేయులు, శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమానాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్, మోతు లచ్చన్న, భట్టు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
02-03-2024


# నిరుద్యోగుల్లో మనోధైర్యం నింపిన డిఎస్‌సి నోటిఫికేషన్

**మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి**

**భర్తీలో 70% : 30% విధానాన్ని అమలుచేయాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం వేలాదిమంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్న కల, ఉద్యోగాల కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడిన తెలంగాణ నిరుద్యోగుల ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం మంచి పరిణామం అని తెలంగాణ నిరుద్యోగుల దళిత మేధావుల ఫోరం కౌన్సిల్ సభ్యులు యంగల అమరయ్య అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న మాట ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చెయడం నిరుద్యోగులకు ఊరట నిచ్చిందన్నారు, ప్రభుత్వం గుర్తించిన 25వేల ఉద్యోగాల ఖాళీల భర్తీలో మొదటి విడతగా ఈ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల్లో ఆత్మస్థైర్యం నింపిందని,2002 తర్వాత ఖమ్మం జిల్లాలో జీవో నెంబర్ 3 ఆదివాసీ చట్టం ద్వారా విద్య ఉపాధి అవకాశాల్లోని వాటా కోల్పోయి అనేకమంది డిగ్రీలు, పీజీలు చేసి వయోపరిమితి పెరగడం ద్వారా ఉన్నత విద్యావంతులు సైతం ఉద్యోగ అవకాశాలు లేక కుటుంబ పోషణలో చిన్నాచితక ప్రవేటు ఉద్యోగాలు చేసుకుంటూ ఉపాధిలో భద్రత లేక నిరాశ నిస్పృహతో బ్రతుకుతున్న తరుణములో కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలోని ఇబ్బడి ముబ్బడిగా ఉద్యోగాలు వస్తాయని వేయికళ్లతో ఎదురుచూసిన నిరుద్యోగులకు గత ప్రభుత్వం నిరాశ పరిచిందని, గ్రూప్ 1 లాంటి ఉన్నత గ్రేడ్ పోస్టులు నిర్వహణలో వైఫల్యం చెందిందని,ఎన్నో ఏళ్లుగా మిగిలి ఉన్న బ్యాక్ లాగ్ పోస్టు సైతం భర్తీ చేయలేదని , కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో చొరవ తీసుకోవడం ద్వారా నిరుద్యోగులకు మనో ధైర్యాన్ని నింపిందని,నూతనంగా నోటిఫికేషన్లు విడుదల చేయడమే కాకుండా బ్యాక్లాగ్ పోస్టులు భర్తీలో కూడా చొరవ చూపాలని ఆయన అన్నారు, ఉద్యోగాల భర్తీలో 70%:30% విధానాన్ని అమలు పరచాలని,70% పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ విధానం ద్వారా భర్తీ చేసి 30% ఉద్యోగాలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు..

# పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

**సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు.**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఈ నెల 4న ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఎంబి గార్డెన్ లో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపునిచ్చారు. మండలంలోని రాయన్నపేట అమరజీవి తూము ప్రకాశరావు భవన్లో శాఖ సమావేశాన్ని శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్ శుక్రవారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికలలో సిపిఐ అనుసరించే రాజకీయ విధానంపై నిర్ణయం తీసుకునే ఈ నిర్ణయంలో మండల సిపిఐ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్దఎత్తున్న పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ జనరల బాడీ సమావేశవంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులుచాడ వెంకటరెడ్డి, భాగం హేమంతరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, దండి సురేష్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, ఎస్ కే సాబిర్ పాషాలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల నాయకులు,




సహకార సంఘం డైరక్టర్ కొంగర రామారావు, తోటపల్లి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలతోనే జీవన మనుగడ

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నూతన ఆవిష్కరణలతోనే మానవ జీవనం మనుగడ సాగిస్తూ, దినదినం అభివృద్ధి చెందుతుందని డిఇఓ ఎస్ యాదయ్య, ఎంఇఓ జె పోచయ్య లు తెలిపారు. పట్టణంలోని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థుల ప్రదర్శనలు తిలకించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారిని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తమ ఆవిష్కరణలు ప్రదర్శించగా, పలు ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా డిఇఓ యాదయ్య, ఎంఇఓ పోచయ్య లు మాట్లాడుతూ, జీవన పరిణామ క్రమంలో అతి ముఖ్యమైన ఘట్టంగా పేర్కొనబడే అగ్నిని ఆవిష్కరించడం వలన మానవ జీవనం పరిణామం క్రమంలో కీలకమైన మలుపు తిరిగిందని వివరించారు. విద్యార్థి దశలోనే నూతన ఆవిష్కరణల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేలా, వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాకు మంచి పేరు కలదని, జిల్లా నుండి ఎంతోమంది విద్యార్థులు జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొని, తన నైపుణ్యాన్ని, సృజనాత్మకతను ప్రదర్శించారని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని, వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు.ఈ ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థి విజేతలే అని తెలిపారు. ఈ కార్యక్రమానికి పొన్నారం పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు పి శ్రీనివాస్, రాంపాల్ రెడ్డి లు న్యాయనిర్ణేతలుగా వ్యవహారించారు. అనంతరం హయ్యర్, ప్రైమరీ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శనలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. హయ్యర్ విభాగంలో సోలార్ షిప్ ప్రాజెక్టు గాను విద్యార్థులు రిషి, రాము లకు మొదటి బహుమతి



లభించగా, చంద్రయాన్ 3 ప్రాజెక్టు గాను హర్షిత, సోనీ లకు ద్వితీయ బహుమతి, అదేవిధంగా ఆర్గానిక్ వ్యవసాయం ప్రదర్శనకు గాను లాస్య, సుదీక్ష లకు తృతీయ బహుమతి అందుకున్నారు. అదేవిధంగా ప్రైమరీ విభాగంలో గాలి బరువును నిరూపించే ప్రదర్శనకు గాను శరణ్య, దుర్గశ్రీ లు మొదటి బహుమతిని అందుకోగా, నీటిని శుద్ధిని చేసే ప్రదర్శన గాను హాశ్విత్, ప్రణయ్, రిషి లకు ద్వితీయ బహుమతి, అదే విధంగా కప్ప జీవన పరిణామ క్రమ ప్రదర్శనకు గాను సాయి వినాయన్, విహానిక లు తృతీయ బహుమతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కే భువనేశ్వరి ఎన్జీవో, కరస్పాండెంట్ కె దేవరాజ్ మాధవన్ ఎన్జీవో, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన హెచ్ఎం


టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



గత నెల 28వ తేదీన అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులను, అలాగే ఉపాధ్యాయులను, శుక్రవారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వాసిరెడ్డి కృష్ణకుమారి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు చదువులతో పాటు, సైన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టి, సైన్స్ లో ఉన్న కొత్త మెలుకువలు నేర్చుకుని ప్రయోగాలు చేస్తూ. నేటి మనుగడలో మానవాళికి అవసరమైన పరికరాలను తయారు చేస్తూ గొప్ప పేరు తెచ్చుకుంటున్నారన్నారు. నేటి విద్యార్థులకు కూడా సైన్స్ పై అవగాహన పెంచుకొని కొత్త కొత్త విషయాలు నేర్చుకొని ప్రజలకు ఉపయోగపడే పరికరాలను తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా.. ఫైర్ ఫైటింగ్ రోబో ప్రాజెక్టు సైన్స్ ఫెయిర్ లో ధృతీయ బహుమతి సాధించిందని దీనిని తయారుచేసిన జి స్వాతిక్ ను అలాగే వివిధ విభాగాల్లో 8 బహుమతులు అందుకున్న విద్యార్థులను, ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ

టైమ్స్ ఆఫ్ వార్త -మందమర్రి:



మండలంలోని శంకర్ పల్లి, సారంగపల్లి గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను శుక్రవారం మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ కూలీలకు తగు సలహాలు సూచనలు అందజేశారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీలలోని నర్సరీలను సందర్శించి, ఎండలు నుండి మొక్కల సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు మార్గదర్శకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి (ఎంపిఓ) బి బీరయ్య, ఈసీ రఘు, పంచాయతీ కార్యదర్శులు, టిఏ, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలనకు తల్లిదండ్రులు సహకరించాలి

**తుంగతుర్తి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ చింతమల్ల నిర్మల్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి మండల కేంద్రం మార్చి ,03వ తారీకు ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు తల్లిదండ్రులు విధిగా పోలియో చుక్కలు వేయించి ,పోలియో నిర్మూలనకు సహకరించాలి తుంగతుర్తి మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ లో ఏరియా ఆసుపత్రి సుపరిండెంట్ డాక్టర్ చింతమల్ల నిర్మల్ కోరారు. పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం తుంగతుర్తి ఆరోగ్య కేంద్రం పరిధిలో 4 రూట్ లలో 36 పల్స్ పోలియో చుక్కల కేంద్రాలలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలు సంఖ్య 4374 పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు, ఉండే పిల్లలకు మొబైల్ టీం ద్వారా పోలియో చుక్కలు వేస్తారని, ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతం చేయాలని డాక్టర్ నిర్మల్ కుమార్ తెలిపారు... ఈ కార్యక్రమంలో హెచ్. ఈ. ఓ సముద్రాల సూరి, రవికుమార్, డి.పి.ఎమ్.ఓ సురేష్, పి హెచ్ ఎన్ సైదమ్మ, హెచ్.వి జానకమ్మ, నవీన్, వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్స్ యాదగిరి, నరసింహ చారి, సోమన్న, ఏఎన్ఎం లు రజిత ,నాగలక్ష్మి, స్వాతి, జయమ్మ, స్వర్ణలత, కమల, మౌనిక, ఉమా ,భారతి, శైలజ నాగమణి, స్వరూప, స్వప్న, రూప, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మజీద్ కమిటీ అధ్యక్షుడిగా షమీ హుస్సేన్ ఏకగ్రీవ ఎన్నిక

**ముస్లింల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా షమీ హుస్సేన్**

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



చంద్రుగొండ మండల కేంద్రంలోని అతిపెద్ద మజీద్ అయిన జామియా మసీద్ లో శుక్రవారం మజీద్ కమిటీ అధ్యక్షుడిని (సదర్) గా మహ్మద్ షమీ హుస్సేన్ ను షోరా కమిటీ రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు షమీ హుస్సేన్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో రెండోసారి మజీద్ కమిటీ అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకున్న షోరా కమిటీ సభ్యులకు అలాగే ముస్లిం సోదరులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముస్లింల ఐక్యత కోసం అందర్నీ కలుపుకొని పనిచేస్తానన్నారు. అలాగే ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ముస్లింలపై ప్రత్యేక దృష్టి సారించి మండల కేంద్రంలో ఉన్న స్మశాన వాటికకు ప్రహరీ గోడ, అలాగే కననం సమయంలో ఎండకు, వానకు, ఇబ్బంది లేకుండా రేకుల షెడ్డు, ఏర్పాటు చేయాలి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో షోరా కమిటీ సభ్యులు ఎస్ కే యాకూబ్ అలీ, రహీం సాబ్, ఇమామ్ సాబ్, అహ్మద్, బోలే, ముస్లింలు పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యాప్తంగా మార్చి 3 నుంచి పోలియో చుక్కలు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 3 నుంచి ఫల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం కానున్నది. వరుసగా మూడు రోజుల పాటు మార్చి 5 వరకు స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగనున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్ వాడీ సెంటర్లు, గ్రామ పంచాయితీ కార్యాలయాలు, సర్కారీ స్కూళ్లలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ డ్రాప్స్ వేయనున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 లక్షల మందికి పైగా పోలియో డ్రాప్స్ వేయనున్నట్లు అంచనా. అయితే వైద్యారోగ్యశాఖ పల్స్ పోలియో ప్రిపరేషన్‌పై ఇప్పటి వరకు ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వస్తున్నాయి. కనీసం టీమ్ లకు సలహాలు, సూచనలు కూడా ఇవ్వలేదని తెలుస్తోన్నది. ఇక ఫిబ్రవరి 29న 1532 మంది జన్మించినట్లు వైద్యారోగ్యశాఖ అధికారులు తెలిపారు. లీప్ ఇయర్ డే న పుట్టినందున ఆయా పిల్లలకు నాలుగేళ్లకోసారి బర్త్ డే రానున్నది.

## ప్యాసింజర్ రైలుకు పాత చార్జీలే

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

ఖమ్మం మీదుగా వెళ్లే పుష్పుల్ ప్యాసింజర్ (07755, 07756) రైలులో ప్రయాణం ఇకనుంచి పాత టికెట్ చార్జీలతో నడవనుంది. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే అధికారుల నుంచి ఉత్తర్వులు అందినట్లు ఖమ్మం చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎండీ జాఫర్ తెలిపారు. కనీస చార్జీ రూ.10 కాగా, విజయవాడ వరకు రూ.25, వరంగల్ వరకు రూ.25 టికెట్ ధర ఉండనుంది. ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు, చిరు వ్యాపారులకు ఉపయోగకరంగా మారనుంది.

## ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ఆదిలాబాద్ లో నిర్వహించు విజయ్ సంకల్ప్ యాత్ర ముగింపు బహిరంగ సభకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరవుతున్నారని,ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి కోరారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన విజయ్ సంకల్ప్ యాత్ర ముగింపు బహిరంగ సభ మార్చి 4న ఆదిలాబాద్ లో నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే బహిరంగ సభకు ప్రజలంతా అధిక సంఖ్యలో హాజరై, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో బిజెపిని ఆదరించి, ఓటు వేసి, నరేంద్ర మోడీని మరొకసారి ప్రధానమంత్రి చేసి, దేశ భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డివి దీక్షితులు, నాయకులు రొడ్డ మోహన్, ఎండి పాషా, మురుమురు రమేష్, ఎర్రోళ్ల శ్రీనివాస్, బైరి శ్రీనివాస్, రాం కిష్టయ్య, శనిగారం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ సీఐ అంజిరెడ్డికి ఆత్మీయ వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఉద్యోగరీత్యా ప్రతి పోలీస్ స్టేషన్ కు ఎందరో పోలీస్ ఇన్స్పెక్టర్ లు వస్తు పోతూ ఉంటారు. అందులో అరుదుగా కొందరు మాత్రమే తమ మంచితనంతో అందరి మనసులను జయించి వారి మనసులో చెరగని ముద్ర వేసుకొని చిరస్థాయిగా నిలిచి ఉంటారు.ఆ కోపకు చెందిన వారే ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి.ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తించిన ఆయన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పై తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ ఆయనపై పూల వర్షం కురిపించారు.ఒక మంచి అధికారి బదిలీపై వెళ్లడం పోలీస్ స్టేషన్ సిబ్బంది మనసుకు బాధ కలిగించే విషయమైనా ఉద్యోగరీత్యా బదిలీలు సహజమే అంటూ వారి మనసుకు సర్ది చెప్పుకుంటూ ఆప్యాయతతో ఇన్స్పెక్టర్ అంజిరెడ్డికి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
02-03-2024
6

## గానుబండ గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి మండల కేంద్రం గానుగుబండ గ్రామంలో గురువారం నాడు ఉదయం 9 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగింది. వివరాల్లోకి వెళ్తే గానుగుబండ గ్రామవాసి గూడెల్లి వీరమల్లు తన ఇంట్లో ఫ్యాన్ వైరు తెగి షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో ఉన్న బీరువా, మంచం, ఎల్ఈడి టీవీ, ఇల్లు, పూర్తిగా కాలిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు వీరమల్లు ఆవేదనతో ఇంట్లో ఎవరూ లేకపోవడం తమ అదృష్టం బాగుండి ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. మేము 30 40 ఏళ్లు పూరి గుడిసెలోనే బ్రతికాము గవర్నమెంట్ ఇల్లు ఇస్తారేమో అని పది సంవత్సరాలు ఎదురు చూశాను గవర్నమెంట్ ఇల్లు రాకపోవడంతో ఒక సంవత్సరం క్రితమే అప్పుచేసి సిమెంటు ఇటుకలతో రెండు రూములు రేకులు వేసుకొని నేను నా భార్య ఆ అప్పు తీర్చడం కొరకు హైదరాబాదుకు బ్రతుకపోయాం మాకు ఉన్న ఒక్క ఆధారం ఆ ఇల్లు అది పూర్తిగా ధ్వంసం అయింది. ప్రతిరోజు మా భార్య నేను కూలికి వెళ్తాము. మాకు ఎక్కడ కూడా సెంటు భూమి కూడా లేదు 'వెంటనే అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

**అమరవీరులకు జోహార్లు మీ త్యాగం వృధా కాదు**

**జిల్లా అధ్యక్షులు పల్లెటూరు లక్ష్మణ్ మాదిగ**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి



సూర్యాపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ మేడి పాపయ్య మాదిగ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షుడు పల్లె టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో అమరులైన మాదిగ అమరవీరులకు త్యాగాలు స్మరించుకుంటూ ఘన నివాళులర్పించినసూర్యాపేట జిల్లా కమిటీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు దుబ్బ రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ టౌన్ అధ్యక్షులు కనుకు ప్రశాంత్ పాల్వాయి భరత్ కందుల పవన్ పెనపహాడ్ మండల అధ్యక్షులు ఒగ్గు వినోద్ మేడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెరుగుతుంది

**సీనియర్ శాస్త్రవేత్త ఎడ్ ఇన్చార్జ్ డి నరేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి మండలంలోని రావులపల్లి రోడ్ తండాలో శుక్రవారం నాడు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ జరిగినట్లు కే.వి.కే - గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త అండ్ హేడ్ ఇంఛార్జి డి . నరేష్ తెలిపారు, ఈ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు ఎరువులు మరియు క్రిమిసంహారిక మందులు అధిక మోతాదులో వాడటం వలన ఖర్చు పెరిగి ఆదాయం తగ్గిపోతున్నదని అన్నారు. కావున రైతులు సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చు తగ్గి, నేల ఆరోగ్యం పెంపొందుతుందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయంతో పండించే పంటకు అధిక ధర కూడా వస్తుందని తెలియజేశారు. కే.వి.కే లో ప్రకృతి వ్యవసాయంపై చేస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాల గురించి తెలియజేశారు.కే.వి .కే శాస్త్రవేత్త ఎ.కిరణ్ మాట్లాడుతూ సహజ వ్యవసాయంలో పాటించ వలసిన పద్ధతులు సేంద్రీయ జీవన ఎరువుల వాడకం లాభాల గురించి వివరించారు. సమగ్ర సస్యరక్షణ పద్ధతుల వల్ల పర్యావరణానికి మేలు కలగడమే కాకుండా రైతులకు రసాయన ఎరువులు పురుగు మందులు వాడటం ను చాలా వరకు తగ్గించుకోవచ్చు నని తెలియజేశారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చు నెలసారం పెరుగుతుందన్నారు. పచ్చి రొట్టె ఎరువులు యొక్క ఉపయోగాల గురించి తెలియజేశారు. కే. వి.కే.శాస్త్రవేత్త సి.హెచ్. నరేష్ మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో కూరగాయల పెంపకం, వేసవి లో వేసుకోవాల్సిన పంటలు గురించి తెలిపారు.కే.వి.కే శాస్త్రవేత్త డి. ఆదర్శ్ సమగ్ర సస్యరక్షణలో భాగంగా జిగురు అట్టలు, లింగాకర్షణ బుట్టలు మరియు దీపపు ఎరలు గురించి తెలిపారు. వివిధ రకాల కషాయాల ద్రావణుల తయారీ విధానం మరియు వాడకంను తెలిపారు. వి.స్రవంతి తుంగతుర్తి మండల ఉద్యాన అధికారిని మాట్లాడుతూ ఉద్యాన విభాగం సబ్సిడీ సంబంధించి మరియు ఆయిల్ పామ్ సబ్సిడీ గురించి మామిడి తోటల్లో యజమాన్య పద్ధతులను వివరించారు. సిహేచ్. శ్రీజన వ్యవసాయ విస్తరణ అధికారిని ప్రస్తుతం వరిలో తీసుకోవాల్సిన యజమాన్య పద్ధతుల గురించి వివరించారు కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి.నరేష్, నరేష్,డి ఆదర్శ్, ఎ.కిరణ్. వి.స్రవంతి, తుంగతుర్తి మండల ఉద్యాన అధికారిని మరియు సిహేచ్. శ్రీజన వ్యవసాయ విస్తరణ అధికారిని మరియు 45 రైతులు తదితరలు పాల్గొన్నారు.

## పేదింట్లో వెలిగిన సంధ్యా కిరణం

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



ఇటీవలే వెలువడిన గురుకుల నియామక ఫలితాలలో నాగారం మండలం పనిగిరి గ్రామానికి చెందిన బోడ సంధ్య ఒకే సారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది (జూనియర్ లెక్చరర్). ఉస్మానియా యూనివర్సిటీ లో చదువుకుంటూ పోటీ పరీక్షలకి సన్నద్ధం అవుతూ సెలవు దినలలో వ్యవసాయ కూలీ పనులకి కూడా వెళ్ళేది. ఇటీవల ప్రకటించిన గురుకుల పీజీటీ ఫలితాల్లో ఎంపికై ఇప్పటికే నియామక పత్రం అందుకున్నారు. గురుకుల బోర్డు ప్రకటించిన ఫలితాల్లో జూనియర్ లెక్చరర్(గణితం) కొలువు కొట్టి సత్తా చాటారు. ఒకేసారి రెండు కొలువులు సాధించడంతో ఆమెను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు,గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఎంతో మంది కి ఆదర్శంగా నిలుస్తుంది.. మన బోడ సంధ్య.

## విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరికి ఆత్మ సంరక్షణ శిక్షణ అవసరం

**మహిళలు, యువతుల ఆత్మరక్షణ అవగాహన కోసమే**

**పాల్గొననున్న 11 వేల మంది శిక్షణ పొందిన మహిళలు, విద్యార్థినిలు**

**సెల్ఫ్ డిఫెన్స్ డిస్ప్లే అవగాహన ప్రెస్ మీట్ లో జిల్లా జడ్జి సునీత కుంచాల**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరికి ఆత్మ సంరక్షణ శిక్షణ ఇప్పించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. విద్యార్థులకు, వర్కింగ్ ఉమెన్స్ కు ఆత్మ రక్షణ (సెల్ఫ్ డిఫెన్స్)ప్రదర్శన కార్యక్రమాన్ని నగరంలోని గిరిరాజ్ కళాశాలలో ఆదివారం 8 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సునీత కుంచాల అన్నారు. శుక్రవారం జిల్లా కోర్టు లో రెండవ అంతస్తులో ప్రధాన న్యాయ మూర్తి ఛాంబర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సునీత కుంచాల మాట్లాడుతూ.. న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో సేవ కార్యక్రమాలు చేస్తున్నామని రక్తదాన శిబిరాలు, చట్టం పై అవేర్నెస్ కార్యక్రమాలు, ఆడ పిల్లలకు ఆత్మ స్థైర్యం పెంచడం కోసం సెల్ఫ్ డిఫెన్స్ కోసం ఆగస్ట్, సెప్టెంబర్ లో దాస్ నగర్ లోని బాలికల గురుకుల పాఠశాలలో శిక్షణ ప్రారంభించి జనవరి లో శిక్షణ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని చూసిన విద్యార్థులు పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు మా పిల్లలకు కూడా నేర్పించండి విన్నవించడంతో 2000 తో మొదలుపెట్టి 11వేల మందికి శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశామని అన్నారు. ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే మహిళలకు, బాలికలకు, వర్కింగ్ ఉమెన్స్ కు అత్యవసర సమయంలో ఆత్మరక్షణతో వారిని వారు రక్షించుకోవడం కోసం ఈ సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. రోడ్డు మీద వెళ్తున్నప్పుడు ఎవరి నుంచి అయినా ఇబ్బంది ఎదురైనపుడు వేరే వాళ్ళ హెల్ప్ దొరికే వరకు సెల్ఫ్ డిఫెన్స్ ఎంతైనా అవసరం ఉంటుందని అన్నారు. 100 కు కాల్ చేసి అవకాశం ఉండచ్చు, ఉండక పోవచ్చు అలాంటి సమయంలో అగంతకుల, ఆకతాయిల నుంచి రక్షించుకోవడం కోసం ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.వర్కింగ్ ఉమెన్ లో ఫారెస్ట్, అంగన్ వాడి, పోలీస్, ఆశ కార్యకర్తలు ఇతర సిబ్బంది ముందుకు రావడం జరిగిందని అనుకున్న సంఖ్య కంటే ఎక్కువమంది ఈ శిక్షణలో పాల్గొన్నారు. మొదట 2. వేల మందికి శిక్షణ ఇద్దామనుకున్నాము కానీ 11000 వరకు శిక్షణ ఇచ్చామని ఈ శిక్షణ కార్యక్రమానికి పూర్తిగా సహకరించిన తైక్వాండో శిక్షకులు మనోజ్ మాస్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని మార్చ్ మూడవ తేదీన ఆదివారం గిరిరాజ్ గ్రౌండ్ లో నిర్వహించనున్నామని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు ఈ ప్రదర్శన ఉంటుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. శిక్షణ తీసుకున్న వారు ఇప్పటితో వదిలేయకుండా ప్రాక్టీస్ చేస్తూ ఉంటే శారీరకంగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మా ఈ ప్రయత్నాన్ని అందరూ సహకరించిందుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఆదివారం శిక్షణ ప్రదర్శన కార్యక్రమానికి మంచినీరు, పండ్లు, బిస్కెట్లు అందించడానికి ముందుకు వచ్చిన దాతలకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ సేవదికార సంస్థ కార్యదర్శి పద్మావతి, డి ఎల్ ఎస్ కన్వీనర్ ఆశ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పనులను వేగవంతం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



ఎస్.ఆర్.డి.పీ.పనుల్లో బాగంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలో బైరామల్ గూడ నందు లూప్ ఆకారంలో నిర్మిస్తున్న స్కై ఫ్లైఓవర్ పనులు తుదిదశకు చేరుకోవడం జరిగింది. అందులో బాగంగా శుక్రవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యేదేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన కార్యాలయంలో పలువురు అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నుంచి చంపాపేట వరకు వెళ్లే ఫ్లై ఓవర్ పనులు ఇంకా పూర్తి కాలేదని,ప్రజలకు తీవ్రమైన రద్దీ ఏర్పడి అసౌకర్యం కలుగుతుందని తెలిపారు.కావున వెంటనే అట్టి ఫ్లై ఓవర్ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే చాలా ఆలస్యం అయింది.మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తే పనుల్లో వేగవంతం తగ్గుతుంది కావున ఇట్టి ఫ్లై ఓవర్ త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొనిరావలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలోఎస్.ఈ.రవీందర్ రెడ్డి,ఈ.ఈ.రోహిణి,డీ.ఈ.కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా శేరి అనంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన శేరి అనంత్ రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్.. అనంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి కచ్చితంగా పదవులు ఉంటాయని భరోసా ఇచ్చారు. అనంత రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియమించిన జాతీయ అధ్యక్షుడు దినేష్ సుందరియాల్, మంత్రులకు, ఎమ్మెల్యేలకు, రాష్ట్ర, జాతీయ అధిష్టానానికి, జిల్లా, మండల, మున్సిపల్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఎజాస్, కౌన్సిలర్ రాములు, తౌఫిక్, నాయకులు ప్రశాంత్, మల్లికార్జున్, శ్రీకాంత్ ఉన్నారు.

## నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

**పోస్ట్ ఆఫీస్ లలో ప్రధాన మంత్రి కొత్త పథకం దేశవ్యాప్తంగా సోలార్ రూఫ్ టాప్ పథకం అమలు**

**ఈస్ట్ సబ్ డివిజన్ అధికారి గౌని సురేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



దేశవ్యాప్తంగా సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తపాలా శాఖ సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ అధికారి గౌని సురేష్ అన్నారు. సూర్యాపేట జిల్లా పరిధి లో గల ప్రతి గ్రామ పోస్ట్ ఆఫీసుల యందు రూ.300 యూనిట్ల ఉచిత విద్యుత్ ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్: ముఫ్ బిజీలి యోజన పథకం రిజిస్ట్రేషన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇండ్లకు సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లను నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ పథకానికి పోస్ట్ ఆఫీస్ అధ్వర్యంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పథకంకు 1.80 లక్షలు కాగా ఇందులో రూ .78 వెలు సబ్సిడీ ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల వినియోగదారులు పోస్టల్ సిబ్బందికి తమ వివరాలు అందిస్తే వారు ఆన్ లైన్లో నమోదు చేస్తారని వివరించారు. ఆన్ లైన్లో నమోదు అయ్యాక సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారని ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని , మరిన్ని వివరాలకు మీ గ్రామ పోస్ట్ ఆఫీసు నందు సంప్రదించగలరని తెలిపారు..

## బూతులతో టార్చర్ చేస్తూ... వేధింపులు

**స్కూల్ విద్యార్థి నులను అడ్డగిస్తున్న ఆకతాయిలు**

**పోలీస్ స్టేషన్ లో పిల్లల తల్లిదండ్రుల ఫిర్యాదు**

**ముగ్గురిపై కేసు నమోదు**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

చదువుకునేందుకు... సైకిల్ పై స్కూల్ కు వెళుతున్న విద్యార్థులను అడ్డగించి, బూతు మాటలు మాట్లాడుతూ టార్చర్ చేస్తున్న ఆకతాయిల ఉదాంతం శుక్రవారం వెలుగు సూచించింది. వివరాల్లో కి వెళితే.. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం కంచర్ల గ్రామానికి చెందిన స్కూల్ విద్యార్థినులు పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని పాఠశాలలో చదువుకునేందుకు ప్రతిరోజు సైకిల్ పై వచ్చి వెళ్తుంటారు. అయితే గత నాలుగైదు రోజులుగా కొందరు ఆకతాయిలు వారిని అడ్డుకొని అసభ్యకర బూతు మాటలు మాట్లాడుతూ ఆ పిల్లల్ని ఏడిపించేవారు. దీంతో మనస్థాపానికి గురైన స్కూల్ విద్యార్థినిలు ఈ విషయాన్ని తమ తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లడంతో, వారిని పట్టుకుని చితకొట్టి బిక్కనూర్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు ముగ్గురు ఆకతాయిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయికుమార్ వివరించారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన తహసిల్దార్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందుకోసం శుక్రవారం నుంచి ఈ నెల 9 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. ఈ క్రమంలో తహసీల్దార్‌కు అధికారాలను దఖలుపరిచింది. శుక్రవారం తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అధ్యక్షతన ధరణి కమిటీ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించడం జరిగింది.మండల వ్యాప్తంగా 22గ్రామాల్లో గల 324 పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలని ఆ సమావేశం తీర్మానించింది.ఈనెల 9లోగా స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి, మండలాల వారీగా దరఖాస్తులను పరిష్కరించాలని ఆయన ఆ కమిటీలకు నిర్దేశించారు. మండల వ్యాప్తంగా గల గ్రామాలకు మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## సొంత ఖర్చుతో రోడ్డు మరమ్మత్తులు చేయించిన సొసైటీ డైరెక్టర్ జంగయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తీరుస్తానని శంకర్‌పల్లి మండల సొసైటీ డైరెక్టర్ జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా తమ సొంత గ్రామమైన టంగటూరు గ్రామ ప్రజలకు టంగుటూరు నుండి మోకిల వరకు వాహనాలపై ప్రయాణించాలంటే రోడ్డు సరిగ్గా లేనందున జంగయ్య దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే సొసైటీ డైరెక్టర్ జంగయ్య స్పందించి శుక్రవారం దగ్గరుండి మోకిల - టంగటూరు గ్రామాల మధ్య మూడు కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులు తన సొంత ఖర్చుతో చేయించడం జరిగింది. రెండు గ్రామాల రాకపోకలకు రోడ్డు వేయించినందుకు గ్రామస్తులు సొసైటీ డైరెక్టర్ జంగయ్య కు కృతజ్ఞతలు తెలిపారు.

TIMES OF VARTHA (02-03-24)fr_times of varha main (13-2).qxd 3/2/2024 6:23 AM Page 7



## మట్టిని తరలిస్తున్న టిప్పర్లకు రూ.1.50 లక్షల జరిమానా

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ ప్రతినిధి



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కూచారం గ్రామంలో ఫిబ్రవరి 23న అక్రమంగా మట్టిని తరలిస్తూ పట్టుబడిన ఐదు టిప్పర్లకు 1.50 లక్షల జరిమానా విధించినట్లు మనోహరాబాద్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు ఈ టిప్పర్లు గత కొన్ని రోజులుగా రాత్రిపూట మట్టిని తరలిస్తుండటంతో కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టుబడిన టిప్పర్లకు జరిమానా విధించినట్లు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు

## మండల కేంద్రాలలో గృహజ్యోతి పథకం ప్రారంభించిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్ మెదక్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకాన్ని ఈరోజు అధికారులు ప్రారంభించారు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని ఈరోజు నుంచే ప్రారంభించామని వినియోగదారులకు జీరో బిల్లింగ్ నమోదు చేసి ఉచిత విద్యుత్ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి తో పాటు గ్రామ విద్యుత్ అధికారి తదితరులు పాల్గొన్నారు ఈ ఉచిత గృహజ్యోతి పథకానికి అర్హులైన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మెదక్ లో డీఎస్సీ 2024 నోటిఫికేషన్ పోస్టుల వివరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ విడుదల చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11062 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ కాగా వీటిలో మెదక్ జిల్లాలో మొత్తం 310 పోస్టులు ఉన్నాయి ఎస్ ఏ 92, ఎస్జీటీలు, భాష పండితులు 30, పి ఈ టి -1 సెకండరీ గ్రేడ్ టీచర్ 156 మొత్తం కలుపుకొని 279 ఖాళీలు ఉన్నట్టుగా పేర్కొన్నారు అదనంగా స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులు 31 మంజూరు చేసింది.

## మానవ సేవయే - మాధవసేవ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో ప్రజల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కేంద్రానికి ప్రజలు వివిధ రకరకాల పనుల అవసర నిమిత్తం భారీ ఎత్తున వస్తు పోతూ ఉంటారు వేసవికాలం సమీపించటంతో ప్రజలకు వయోవృద్ధులకు దాహం తీర్చడానికి ప్రజా సేవే లక్ష్యంగా శ్రీ మాతా బోరంచమ్మ సరస్వతి మాత ఆలయ సముదాయంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్ ప్రారంభించారు వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చే మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఆలయ కమిటీని ప్రత్యేకంగా ప్రశంసించారు ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు నారాయణ, ఉట్కూరి వీరేశం, జంగిటి పరమేశ్వర్, మాద్యం బలరాం, అర్చకులు గణేష్ పంతులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదం లో డ్రైవర్ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా రామాయంపేట మండ లం మక్కన్నపేట గ్రామ శివారు ప్రాంతంలో సంగారెడ్డి నుంచి కామారెడ్డి వస్తున్న ఒక్క నంబర్ గల బొలెరో వాహనం అధిక వేగంతో వచ్చి అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదంలో బొలెరో వాహనం నడుపుతున్న డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా స్థానిక ప్రభుత్వా సుపత్రి రామయంపేటకు తరలించారు.స్థానికులు వెంటనే స్పందించి స్థానిక మండల పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న పోలీస్ సిబ్బంది మృతుడు కామరెడ్డి జిల్లా చెందిన వ్యక్తిగా గుర్తించారు పోలీసులుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు మృతునికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది అని స్థానిక పోలీసులు తెలిపారు.

# జర్నలిస్టుల భద్రతకు భరోసా


**"పెద్దిం" చెరువు పై సమగ్ర దర్యాప్తు**

**నిందితులపై కఠిన చర్యలు**

**ఎమ్మెల్యే మందుల.సామేలు హామీ**

**వనరులను దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక**

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



వర్ధమానుకోట గ్రామంలోని "పెద్దిన్ చెరువు " వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి , బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తుంగతుర్తి శాసనసభ్యుడు మందుల. సామేలు జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. నాగారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులు శుక్రవారం ఫణిగిరి గ్రామంలో ఎమ్మెల్యే సామేలును కలిసి వినతి పత్రం సమర్పించారు. వర్ధమానుకోట లోని అతిపెద్ద చెరువు నుంచి చేపల కాంట్రాక్టర్ అక్రమంగా నీటిని విడుదల చేస్తున్నాడని, దీనికి సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు సహకరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. కాంట్రాక్టర్ తో కుమ్మక్కైన ఒకరిద్దరు వ్యక్తులు డీ .ఈ ఈ పిచ్చయ్యను తప్పు దోవ పట్టిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు ఎమ్మెల్యేకు వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో మూసీ వాగులోకి ఎస్సారెస్పీ జలాల విడుదల ద్వారా ఎమ్మెల్యే వ్యవసాయ రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. సహజ వనరుల పరిరక్షణే ఎజెండాగా గెలిచిన తమరి లక్ష్యాలను కొందరు స్వార్థపరులు నిర్వీర్యం చేస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ఉద్యమ నేత సామేలు స్ఫూర్తి మేరకే నియోజకవర్గంలోని అన్యాయాలను ప్రశ్నిస్తున్న తమపై బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నారని విలేకరులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. కాంట్రాక్టర్ చేతిలో కీలుబొమ్మగా మారి మీడియాను ప్రతిష్టపాలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇరిగేషన్ శాఖ డీ.ఈ పిచ్చయ్య ను విధుల నుంచి తప్పించి , ఉన్నతాధికారుల ద్వారా "చెరువు" పై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కొందరు ప్రైవేటు వ్యక్తులు విలేకర్ల ను బెదిరించడం, ఇరిగేషన్ డీ.ఈ మీడియాకు దురుద్దేశాలు ఆపాదించడం వల్లే నిష్పాక్షిక దర్యాప్తు కోరుతున్నామని ఎమ్మెల్యేకు వారు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో చర్చించి , చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం లో సహజ వనరుల పరిరక్షణ లో రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేసినట్లు వారు పేర్కొన్నారు. అలాగే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, భద్రతకు ఎమ్మెల్యే సామేలు హామీ ఇచ్చినట్టు విలేకరులు ప్రకటించారు.

## కామధేనువు లాంటి కాళేశ్వరాన్ని కాపాడుకోవాలి : కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాబోయే రోజుల్లో పంటలు ఎండిపోకూడదంటే.. కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లలను సరి చేయకుండా.. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. అన్నారం బరాజ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నాయకులు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వాస్తవాలు తెలియజేసేందుకు చలో మేడిగడ్డ పర్యటనకు వచ్చామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మేడిగడ్డ, అన్నారం బరాజ్‌ను సందర్శించాం. కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క సమగ్ర స్వరూపాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా తెలియజేస్తామని పేర్కొన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ బరాజ్ అన్నట్టు కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూడు బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 273 కిలోమీటర్ల టన్నెల్స్, 1500 కిలోమీటర్ల కెనాల్స్ కలిపితే కాళేశ్వరం అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లాభం జరగబోయే ఆయకట్టు రైతాంగానికి వాస్తవాలు చెప్పాల్సిన అసవరం ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. 1.6 కి.మీ. మేడిగడ్డ బరాజ్‌లో 83 పిల్లర్లు ఉన్నాయి. అందులో మూడు పిల్లర్లు వద్ద సమస్య వస్తే మొత్తం కాళేశ్వరం వృథా అయిందని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గంగా ప్రచారం చేస్తోందని మండిప డ్డారు. రాష్ట్ర ప్రజల పక్షాన ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతాం. మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతులు చేసి నీళ్లు విడుదల చేయాలి. బీఆర్ఎస్‌పై బురద జల్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని కేటీఆర్ పేర్కొన్నారు.

## రెండవ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని

**మేయర్‌కు వినతి పత్రం**

**రెండవ డివిజన్ ను మరింతగా అభివృద్ధి చేస్తా:**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ నందు మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్ డివిజన్ అభివృద్ధి కొరకు వినతిపత్రం అందజేశారు.పీర్జాదిగూడ నగర పరిధిలోని 2వ డివిజన్ ప్రజలకు నాలుగు సంవత్సరాల నుండి పారదర్శక పాలన అందిస్తూ మెరుగైన మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి చేశానని తెలిపారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ కాబట్టి గతంలో పాత పనులూ సిఆర్ అయినటువంటి అన్ని కాలనీలో సిసి రోడ్లు త్వరగా పూర్తిచేయాలని, కొత్త కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలని, డివిజన్ పరిధిలో ప్రజలకు వేసవికాలంలో త్రాగునీరు, సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ ఇతర సమస్యలు లేకుండా చూడాలని సూచించడం జరిగింది. ఇందులో భాగంగా 650 మీటర్లు ధరణి కాలనీ, 150 మీటర్స్ శ్రీ సాయి నగర్ కాలనీ, 50 మీటర్స్ సౌత్ పంచవటి కాలనీ లో భూగర్భ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్ లైన్ , అదేవిధంగా పంచవటి కాలనీలో రూ.10 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, కాకతీయ నగర్ కమాన్ మొదలు ధరణి కాలనీ ఉపేందర్ ఇంటి నుండి హెచ్ఎండిఏ లేఅవుట్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని, మున్సిపల్ పాలక మండలి సమావేశంలో మేయర్ కీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై మేయర్ జక్క వెంకట్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తే ఊరుకోం

(మొదటిపేజీ తరువాయి)

పాల్పడుతున్నదనే అనుమానాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన ఈ అనుమానాన్ని మరింత బలపరుస్తున్నదని చెప్పారు. బాంబులు పెట్టి ప్రగతిభవన్ పడగొడుతానని గతంలో రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారని గుర్తుచేశారు. బీఆర్ఎస్‌ను రాజకీయ క్షేత్రంలో పడగొట్టడం కోసం కాళేశ్వరాన్ని పడగొట్టాలనే ధ్వంసరచన సీఎం నేతృత్వంలో జరుగుతున్నదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును చెత్త ప్రాజెక్టుగా పేర్కొనడం, ఇంజినీర్లను అవమానించడమేనని, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీయడేమనని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ ఎందుకు క్షమాపణ చెప్పాలని ప్రశ్నించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తే 16 లక్షల ఎకరాల ఆయకట్టుకే నీళ్లు అందుతాయని, కాళేశ్వరం ద్వారా 38 లక్షల ఎకరాలకు నీరు అందుతుందని వివరించారు. కాళేశ్వరం ద్వారా నీళ్లు ఆయకట్టును డబుల్ చేసినందుకు క్షమాపణ చెప్పాలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం పేరుతో ఏడేండ్లు వృథా చేస్తే, బీఆర్ఎస్ పార్టీ మాత్రం నాలుగేండ్లలో కాళేశ్వరం పూర్తి చేసి రైతులకు నీళ్లు అందించిందని వివరించారు. రైతన్న కష్టాలు, కడగండ్లు తొలగించేందుకు యుద్ధప్రాతిపాదికన ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు అందించామని స్పష్టంచేశారు. కాళేశ్వరం ద్వారా మొత్తంగా 20,33,572 ఎకరాలకు నీరు అందించామని, ఈ ప్రాజెక్టు ద్వారా సాగు విస్తీర్ణం, పంట ఉత్పత్తి, మత్స్య సంప ద, భూగర్భ జలాలు పెరిగిందని ఆయన వివరించారు.

## మాపై కోపం ఉంటే తీర్చుకోండి..

గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజ్‌లను తాము రాజకీయం చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టే నిష్ఫలమైందని, దీని ద్వారా రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయడం సరికాదు. తమపై ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి. మేడిగడ్డను మరమ్మతులు చేయొచ్చని నిపుణులు చెప్పారు. అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, దాన్ని సురక్షితమైన స్థితికి తేవాలన్నారు. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ ఎలివేటెడ్ కారిడర్లకు లైన్ క్లియర్..

ఏరియాలోని అత్యంత ఇబ్బందికరంగా మారిన ట్రాఫిక్ సమస్య తొలిగిపోనుంది. హైదరాబాద్ నుంచి శామీర్‌పేట, హైదరాబాద్ నుంచి కండ్లకోయ వరకు ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణంతో గ్రేటర్ సిటీ ఉత్తర దిశగా అభివృద్ధి పరుగులు తీయనుంది. కేంద్ర రక్షణ శాఖ సూచనల మేరకు త్వరలోనే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలు తలపెడుతామని అన్నారు.

## నల్లగొండలో రిజైన్ చేసి సిరిసిల్లలో పోటీ చేస్తా

- ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- కేటీఆర్‌కు సవాల్ విసిరిన మంత్రి కోమటిరెడ్డి
- మీడియాతో మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, పొన్నం చిట్‌చాట్

హైదరాబాద్, మార్చి 1 : నల్లగొండలో నేను రాజీనామా చేస్తా.. కేటీఆర్ సిరిసిల్లలో రాజీనామా చేయాలి.. ఆ తరాత ఇద్దరం సిరిసిల్లలో పోటీ చేద్దా మని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సవాల్ చేశారు. ఒకవేళ నేను సిరిసిల్లలో ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటా.. మరి కేటీఆర్ ఓడిపోతే బీఆర్ఎస్ పార్టీని మూసేస్తారా? అని ఆయన సవాల్ విసిరారు. శుక్రవారం సచివాలయంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నేను సిరిసిల్లలో పోటీ చేసి గెలుస్తా.. మరి అక్కడ కేటీఆర్ ఓడిపోతే పార్టీ క్లోజ్ చేస్తారా?'.. అని ప్రశ్నించారు. 'నాకు క్యారెక్టర్ ఉంది కానీ, డబ్బులు మాత్రం లేవు'.. అని చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ధర్మపురి అరవింద్, బండి సంజయ్ తాము పెద్ద లీడర్లమని అనుకున్నారు కానీ ఎమ్మెల్యేగా కూడా గెలువలేదని ఎద్దేవా చేశారు. వీరిద్దరూ పొలిటికల్ లీడర్లు కాదని, గతంలో గాలిలో గెలిచారని ఎద్దేవా చేశారు. తమ ఉనికిని కాపాడుకునేందుకే నోటికొచ్చినట్టు మాట్లాడుతారని విమర్శించారు. నలుగురు బీజేపీ ఎంపీలు ఎప్పుడూ పార్లమెంట్‌లో మాట్లాడేటప్పుడు తాను చూడలేదని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో తమకు ప్రత్యర్థి బీజేపీనే తప్ప బీఆర్ఎస్ కాదని చెప్పారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066